# భామకలాపం

అనగనగా ఓ సరస కృష్ణుడు. ఆ వెనకో 'విరస' శ్రీమతి సత్యాకృష్ణుడు. ఇద్దరి మధ్యా 'అగరు' వత్తులు ప్లస్ చెలికత్తెలు. అంతా భోగ విలాసం దాని వెనక చూస్తే దూరంగా కరివేపాకు.. నిజంగా మన ఉప్మాలో కరివేపాకు.. అందుకే 'కథ'

యామినీ సరస్వతి కథ

'మణీ—భామా
మణీ—సత్యభామా
మణీ' ప్రేమగా పిలుస్తూ వచ్చారు శ్రీకృష్ణుల వారు. మామూలుగా వారు మందిరంలో అడుగు పెడుతూ వుండగానే శ్రీ సత్యభామాదేవి గారి అనుంగుచెలికత్తె నళిని ఎదురొస్తుంది.

సిద్ధంగా వుంచిన పన్నీటిలో ఆయన పాదాలు కడుగుతుంది. మెల్లగా శుభ్రంగా మెత్తగా వుండే పట్టువస్త్రంతో వారి పాదాలు వొత్తుతుంది. ఆ పైన శ్రీ సత్యభామాదేవి కర్పూరహారం మెళ్లో వేసి నాథుడ్ని తమ ఏకాంత మందిరంలోకి తీసుకెళ్తుంది.

ఆ పైన అయ్యవారి అప్యాయతలు అమ్మగారి అనురాగాలూనూ

కానీ— యీ రోజు—

నళినే వాకిట్లో ఎదురు రాలేదు.

భామాదేవి గారి జాడేలేదు

అమ్మగారి అంతరంగాన్ని పసికట్టే ఆయనగారికి ఏదో 'అపశ్రుతి' విన్పించింది వాతావరణంలో

ఒక్కసారి —ఒక్కక్షణం ఆయన మదిలో ఆనాటి దినచర్యలంతా గుర్తుకు తెచ్చుకున్నాడు. ఎక్కడైనా మరిచో, ఏ మరిచో భామామణి మనస్సు నొచ్చేలా ప్రవర్తించేనా అని!

ఉదయం కాళింది ఇంట్లో నిద్దర్లేచాడు. ముఖం దేవకీదేవి ఇంట్లో కడిగినా గుమ్మపాలు తాగింది యశోదాదేవిగారింట్లో. ఆ పైన అన్న బలరామయ్యగారింటికి వెళితే అక్కడ వదినగారు శ్రీ రేవతీదేవిగారు ఆంధ్రదేశం నుంచి వచ్చాయని సున్నుండలు, కాజాలు, పూతరేకులు తినబెట్టింది. తీపు తిన్నాక కారబ్బూంది పెట్టి ఆపై వేడివేడి పాలలో పచ్చకర్పూరం, ఏలకులు, జాజికాయ, బాదం పలుకులు కలిపి ఇచ్చింది. అవి తాగి అన్నదమ్ములు వూరి మీద పడ్డారు.

రాచకార్యాలు నిర్వర్తించి వస్తూ, వస్తూ నాగ్నజితి ఇంట్లో భోంచేశాడు తను అన్నగారు ఇంటికి వెళ్లి పోయారు. అక్కడ మామూలు భోజనమే—సత్యాదేవి పంపిన ఆవకాయతోనే ఎక్కువగా తిన్నాడు తను. ఆ పైన నిద్ర ఓ మూడు నాలుగు గడియలు మిత్రవింద ఇంట్లో—

నిద్దర్లేచాక రేపల్లెలో ఏదో తగాదా! అక్కడ పంచాయితీకి వెళ్లాడు తను. అది పరిష్కరించి వస్తూ వుంటే వాన తగులుకుంది. తాటాకు గొడుగు పట్టుకున్నా తడిసి పోయాడు తను. వానొస్తోందని పడగళ్ళు కురుస్తాయని అప్పుడైతే గోవర్ధనం ఎత్తాడు కానీ ఇప్పుడా ఉత్సాహం లేదు. ఆ మధ్య రెండు చేతులా పట్టినా సత్యభామని పైకి ఎత్తలేక పోయాడు. ఏ మాటకు ఆమాటే చెప్పుకోవాలి అలాటి ముచ్చట్లు అన్నీ ఆవిడే తీర్చగలదు.

తప్పక తడిసి పోయిన తాను తప్పనిసరై అన్నట్లుగానే లక్షణ యింటికి వెళ్లాడు. ఆమె ఎంతో గాబరా పడింది. తన పైట కొంగుతోతన తల తుడిచింది. వంకీలు తిరిగి వయ్యారాలు పోయే తన జుత్తు తుడిచి ధూపంతో ఆరబెట్టేందుకు ఆవిడకి గడియన్నర పట్టింది. గడియ పడని తమ తలపులకు తలుపులు పడ్డాయి. తడిసిన వస్త్రాలు విడిపించి తమ పుట్టింటి వాళ్ళు ప్రత్యేకంగా తెప్పించి పంపిన పొందూరు జరీ పీతాంబరాలు కట్టబెట్టింది.

అక్కడ్నించి బయటికి వస్తూంటే దార్లోనే చూసింది నళిని. తను నవ్వుతూ మునిమాపు వేళకి వాళ్ళ అమ్మగారి మందిరానికే వస్తున్నానని చెప్పి అక్కడ్నించి నేరుగా రాజమందిరానికి వెళ్ళి శ్రీ వసుదేవుడు గారిని దర్శించుకుని రాచకీయాలు అన్నీ వివరించాడు. ఆ పైన అక్కడ అడుగు తీసి— వేసింది యిక్కడే!

ఇంతలో ఏం జరిగింది!

ఈరోజు కార్యక్రమంలో ఎక్కడా ఏ అపశ్రుతీ లేదే! ఎవరింట్లోనూ 'అమ్మగారి' ప్రసక్తే రాలేదే! ప్రస్తావించి పరోక్షంగానైనా చెప్పలేదా! మరేం జరిగింది?

జంకుతూ ఆలోచనలని తొంగదీసుకుంటూ మరో రెండు గడపలు దాటాడు ఒకటి భోజనశాల! మరొకటి విశ్రాంతి శాల! రెంటిలోనూ ఆమె గారి జాడే లేదు!

మరో నాలుగడుగులు నడిచారు ప్రతి చోటా చెలికత్తెలు తలలొంచి తప్పుకుంటున్నారు— అందరి ముఖాల్లోనూ గాంభీర్యం! పోటుమీదున్న యమునా నదినయినా నమ్మొచ్చు కానీ ముఖం ముడుచుకున్న ముగుదను నమ్మరాదు అనుకున్నాడు.

చివరికి—

శ్రీ సత్యభామాదేవి గారు—

కడపటి గదిలో—

బంగారు పట్టె మంచం మీద—

ఓ పట్టె కర్చుకుని— ముడుచుకుని మూడొంకెలా పడుకుని— అటు తిరిగి — కన్పించారు.

అమ్మయ్య అనుకున్నారు శ్రీ కృష్ణుల వారు.

'ఇదేదో ముసలమే! ఎవరి కొంప ము

మగుతుందో ఎవరి తోటకు ఎసరు పెట్టిం దో!' అనుకుంటూ రెండు అడుగులు వేశారు.

కమ్మని కస్తూరి జవ్వాది అత్తరు గంధం వాసనలు గదినిండాయి. అవి మెల్లగా అమ్మ గారి నాసాపుటాల్ని చేరాయి.

'వచ్చారన్నమాట' అనుకుంది!' ఆ ఘుమఘుమలు యింకెవరికుంటాయి? సు గంధ ద్రవ్యాలు మెత్తుకుంటేనే సరా మేనికి ఓ పరిమళం వుండాలి! అదిగో ఆ కమ్మని నెమ్మేని వాసనలు ఆయన సొం తం!' అనుకుంది మళ్ళీ.

తూర్పుగోడ వేపు రాబోయి ఏదో గుర్తొచ్చినట్టుగా దక్షిణ పడమటి వేపు నడిచారాయన.

'సత్యా!'

బలవంతాన నిగ్రహించుకుంది. పిలుపు కీ పదారువేల కన్నెలు పరిగెత్తుకుని వచ్చే ఆ తీయని పిలుపుకి పలక్కుండా నిగ్రహించు కోవడం ఒక్క శ్రీసత్యభామాదేవికే సాధ్యం! అదెంత కష్టమో ఆమెకి మాత్ర మే తెలుసు.

'కోపమా!'

అమ్మగారి పెదాలు మరీ బిగుసు కున్నాయి.

ఆమె కొప్పుపై చేయి వేశాడు.

'హు అన్నీ టక్కులూ తెలుసు! ఆ మన్మథుడికి కన్నతండ్రి కదూ! అనుకుం టూ మెల్లిగా ఆ చేయి తొలగించబోయిం ది కొప్పు వదిలి చేయిపట్టుకుని ఆ చేతిని నవరిస్తూ ఇటు వచ్చాడు.

ముఖాముఖి—

ఆ అందమైన కళ్ళూ —ఆ తీయనైన పెదాలు— ముద్దొచ్చే మోమూ చూస్తూ బింకాన వుండడం సాధ్యమా? అందుకే కనులు మూసుకుందామె

మూత ముద్రలు పడిన కనులపై ధ్వని ముద్రలు ఆ స్పర్శకి తరతరలాడి పోయింది

'భామాదేవీ! ఎందుకీ అలక! నీ అలక నా కంట్లో కలక కాదా! నాపై కినుకా ఏం చేశానో చెప్పరాదా! నోరు విప్పరాదా! త ప్పంటే దక్షిణ జడతో కొట్టరాదా! ఎం దుకీ మౌనం?సత్యా నేను నీ కోపాన్నయినా భరిస్తాకానీ మౌనాన్ని భరించ లేను సుమా!

'నేర్చారు లెండి!'

'ఇదంతా నీవు నేర్పిన విద్యయే నీరజా క్షీ!'

'మాటలతో మిమ్మల్నెప్పుడు గెలిచాము'

'పోనీ చేతలతో గెలవరాదూ!'

'గెలుద్దామనే అనుకుంటూ! కానీ మీరో డి పోతే! జాలి చూశ్లేనని నేనే ఓడిపోతా!'



మహిళలు, పురుషులకు
ఏయే విద్యలు
నేర్పుతారో తెలుసా?
తెలియనిచో
'సత్యభామ'ను చూసి
తెలుసుకొనుడో
జనులారా!

'ఇదో ఎత్తా!'

'ఎత్తులు తాయెత్తులు అన్నీ మీకే చెల్లు'

'అదిగో—ఆకాసంలో చందమామ దగ్గ రికి నల్లని మబ్బు వచ్చినట్టు నీ ముఖ చంద్రుడి మీదికి కోపరాహువు వస్తోంది—

పకపక నవ్వింది సత్య

'ఈ ముఖ చంద్రుడ్ని కప్పెయ్యడానికి యీ నల్లనయ్య వుండగా....

'హమ్మయ్య! వెన్నెల్లు విరిశాయి—'

'మీరే విరిశాయి— ప్రతశాయి— శేష శాయి—'

నవ్వేరు శ్రీకృష్ణులు

'ఈ ఇంతకే నా కొప్పెందుకు పట్టుకు న్నట్లు—'

'అదీ—అదీ—'

'చెప్పండి!'

'అటొద్దామనుకుని ఇటొచ్చాను—'

'ఎందుకు!' 'అటొస్తే కోమలంపై నవనవారుణ కాంతి వంతమై మెరిసే నీ పాదాలు ముట్టుకోవాలనిపిస్తుంది. అమ్మో ఇంకేమైనా వుందా! మాట్టానికి కోమలమేకానీ నువ్వు అలా తొంగలోచినా నాకు బాధగా వుంటుంది. నీ పాదం సోకగానే నా వొళ్ళు పులకరిస్తుంది. ఆ పుల కరింతలో ఇవి కుచ్చుకుంటే నీ కెంత బాధ—'

సత్య నిజంగానే కరిగి పోయింది. 'ఛ! ఛ! అలా కాలు ఇక విదిల్చనే విదల్చను అనాడైనా మీ అంత వారు నా పాదం పట్టడమేమిటని నా పాదం లాక్కున్నానే తప్ప మిమ్మల్ని తొలగ తోయలేదు ఊరకే పూరు వాడా యాగీ చేసి నేనటు మిమ్మ ల్నటు —ఎడం కాలితో తన్నానటు..' మాట పూర్తిచేయలేక పోయింది అప్పటికే కలువ ల్లాటి ఆమె రెండు కళ్ళా తడి అయ్యా యి జడి కాబోయాయి.

'అదికాదు భామామణి! గిట్టని వాళ్ళు ఎన్నకుంటే ఏం లాభం! మనం మనం ఒకటి! లోకం మూసేందుకు మూకుముం దా! నా గురించి కథలూ గాథలూ చెప్పు కోందే వారికి తృప్తుంటుందా? లాలనగా అన్నాడు ఆయన

భర్త ఎదమీద వాలిపోయింది సత్య హమ్మయ్య! అలక తీరింది! ఆగ్రహం పోయింది అనుకున్నాడు

'కృష్ణా!'

'సత్యా!'

'నన్ను భామామణీ అని పిలుస్తావు గా!'

'ఆ హా'

'అంటే ఏమిటో తెలుసా?'

'నాకెలా తెలుసు! నేనేం నీలా రాజ ప్రసాదాల్లో చదువుకున్నానా? గోవులు కాసుకుంటూకాలం గడిపాను. నేను నేర్చిం దల్లా పిల్లనగ్రోవి ఊదడమే!'

'అదొక్కటి చాలు నేనవేల ప్రాణాలు తోడెయ్యడానికి. అవునూ! తెలీకుండానే పిలుస్తున్నారా ?'

'ఆ హా '

'అయితే వినండి! మీ భామలందరూ ఉన్నారుగా—పట్టమనిషితోపాటు ఏడుగురు నాతో కలిసి ఎనిమిది. వీళ్ళందరిలో మణి అంటే శ్రేష్ఠురాలిని అని అర్థము—'

'అని ఎవరన్నారో —'
'శ్రీమాన్ నారదులవారు —'
'పెట్టాడూ —'
'తంపూ కాదు. తప్పూ లేదులెండి!'
'అహా అదికాదు. ఈమాట ఆనోటా ఆనోటా పాకితే—'
'ఎవరేమనుకున్నా నాకు భయం లేదు'
'ఎందుకు?'
'మీరు నా వారు—'
'నిజం!' అంటూ మళ్ళీ కౌగిల్లో బంధించారు ఆయన
'నిజమే. అని మీరు రుజువు చేసుకోవాలి —'
'ఎలా ?'
'నాదో కోరిక తీర్చాలి —'
'కోరిక—అంతే కదా—ఊ '
'ఎప్పుడూ మీకు ఆ చింతే! నా మాటలు బాగా వినండి! మీరు రాత్రికి ఇక్కడికే వస్తానని నళినితో కబురు చేశారా! మీకు ఇష్ట
మైన వంటకాలు ఏమేమిటా అని ఆలోచించాను! రేపల్లెలో మధూలిక వాళ్ల కరాచీపు ఈనిందని ఆమె పంపిన జున్నుగడ్డ ఉంది. అది రాగానే ఫలహారం. మరి భోజనానికి! మీరు నా కోసం ప్రత్యేకంగా అన్ని ఋతువుల్లో కాసే మామిడి చెట్టు తెప్పించారుగా— అది శ్రావణమయినా పుల్లగానే కాస్తోంది ఆ పప్పు — మీకిష్టమని కంది పచ్చడి! గుత్తి వంకాయ నించుడుకాయ! గడ్డ పెరుగు! మన గోవుపాలే! అన్నట్టు ఆ పాలలోనే క్షీరాన్నం ... ఇవన్నీ తయారు చేసి తాజా తాజా బెండపేపుడు చేయిద్దామని నేనే స్వయంగా తెంపుకు రావడానికి పెరట్లోకి వెళ్లాను —'
'ఏమైంది?'
'నా ముక్కులు బద్దలయ్యాయి ఆ కమ్మని వాసనతో — వాసనే అంత మధురంగా ఉండి నోరూరించింది —అదేమిటి? ఆ పరిమళం ఏమిటి ?'
'ఏమిటి ?'
'అది మీ పట్టపుదేవి శ్రీ రుక్మిణీదేవి గారి వంటింటి నుంచి వచ్చింది '
'ఏమా తాళింపు ?'
'కొత్తగా వచ్చిందట — విదర్భ దగ్గర ఏదో వూర్లో ఏటివొడ్డున పెరిగిందట ఆ చెట్టు — ఆకులు చూడడానికి వేపాకుల్లా ఉంటాయిట! తిరగమోతలో వేయిస్తే ఆ గుమాళింపు ఆ రుచి .. చాలా ఉంటుందట —'
'ఎవరు చెప్పారు?'
'నళిని శోధన చేసి వచ్చింది '

'పాలు వగల్లో నాణ్యాల్లో నగరులో పోటీ ఇచ్చావిక్లా — ఇక మహోసనంలో కూడానా?'
'మాడండి! అవన్నీ నేను ఒప్పుకోను — నేను నేనే — నాకు సాటి పోటీ నేనే — నేనెవరి సామ్యమూ ఒప్పుకోను— మీరేం చేస్తారో మీ ఇష్టం — ఆ చెట్టు— నా పెరటిలో ఉండాలి. అంతే!'
'తప్పుతుందా! నేను ఈ దేశానికి రాజును నువ్వు నాకు రాణివి. నేనందరికీ దేవుడ్ని — నువ్వు నా దేవతవు — ఇప్పుడే వెళ్లి రానా!' కదలబోయాడు
'ఈ అసుర సంధ్య ముసుకునే వేళలో ఎందుకులెండి! రేపు తెల్లారేసరికి నా పెరటిలో దాన్ని తెప్పించి నాటించండి! చాలు' అంటూ ఆయన ఎదపై వాలిపోయింది సత్య

* * *

మరురోజు ఉదయం !
సూర్యుడు బారెడు పొద్దెక్కాడు!
సత్యభామాదేవి గారి పెరటిలో —
అటు శ్రీకృష్ణులవారు — ఇటు శ్రీ సత్యభామాదేవి
వసంతకుడూ — నళినీ కలిసి గొప్పు తవ్వారు —
రాత్రికి రాత్రే వెళ్లి విదర్భ నుండి తెచ్చిన ఆ మొక్కను చేత్తో పట్టుకుని గరుడుడూ
'నాటండి!'
భార్యామణి మాట ఆజ్ఞగా భావించి శ్రీకృష్ణులవారే ఆ మొక్కను నాటారు. కొద్దిగా పన్నీరూ పోశారు మట్టినింపాక
'ఎంత ముద్దొస్తోందో! ఎంత మంచి పరిమళమో!' అన్నాడు వసంతకుడు
సత్యభామ గర్వంగా చూసింది
'ఇంతకీ దీని పేరేమిటమ్మగారూ!'
చూస్తే వేపాకులా ఉంది. కానీ చప్పగా లేదు ఆకులు నల్లగా ఉన్నయ్ — ఆ ఈ నల్లనయ్య చేత్తో నాటేరు కదూ! ఇక దీని పేరు కరివేపాకు — కరివేపాకు—' అంది సత్య నవ్వుతూ — అంతా ఆమె నవ్వుల్తో జతకలిపారు.

## ఆనాటి నుంచే అది కరివేపాకై ఇంటింటా సువాసనలు వెదజల్లుతోంది మరి!

# MISS INDIA

అందం అభినందనీయం. ఈ విషయంలో మనదేశంలో సౌందర్యసీమగా చండీఘర్‌కు ఒక ప్రత్యేకస్థానం ఉంది. ఫ్రానప్ థిల్లాన్, సోమవార్యా, కింగ్‌కుమార్ సింగ్, అనితా కన్వల్ వంటి సౌందర్యభామలు ఇక్కడికి చెందినవారే. ఈ పరంపరలోనే చండీఘర్‌కు చెందిన మరో పుత్తడి బొమ్మ 'డాలీమిన్ హాస్' 1988 సంవత్సరానికి 'మిస్ ఇండియా'గా

# 1988

ఎన్నికైంది.

ఇరవై మూడేళ్ళ డాలీ చక్కని రూపుతో, పొందికైన ప్రవర్తనతో చూపరులను ఇట్టే ఆకట్టుకుంటుంది. సన్నజాజి తీవెలా, నాజూగ్గా ఉండే ఈమె ఎత్తు 5 అడుగుల 7 అంగుళాలు, బరువు 57 కిలోలు, మెడంతా వంగు వీవలో, జెనెట్ మనే డైమండ్



నెక్లెస్‌తో, మిస్ ఇండియా వేదికపైనుంచి న్యాయనిర్ణేతలను సమ్మోహితులను చేసి, అందాల కిరీటాన్ని కైవసం చేసుకుంది.

డాలీ తండ్రి కె.ఎస్.మిన్హాస్, ఐ.ఎ.ఎస్.ఆఫీసర్. ఈమెకు ఇద్దరు అక్కలు, ఒక అన్నయ్య ఉన్నారు. డాలీ 'మాంట్‌కోర్టు'లో జన్మించింది. చండీఘర్‌లోని 'కార్మెల్ కాన్వెంట్'లో చదువుకుంది.. ఆ తరువాత గవర్నమెంట్ కాలేజ్ ఫర్ గర్ల్స్‌లో పట్టభద్రురాలయి ఆపైన పంజాబు యూనివర్శిటీలో ఎమ్.ఎ., హిస్టరీ చదివింది.

'మిస్ ఇండియా' 'డాలీ' భవిష్యత్తులో అంటే 89మే లో అమెరికాలోని 'మియామీ'లో జరిగే 'మిస్ యూనివర్స్' పోటీలో పాల్గొనాలని ఆశిస్తోంది. అంతేకాదు ఐ.ఎ.ఎస్. పరీక్షల్లో విజయం సాధించాలని పట్టుదలగా చదువుతోంది.

డాలీ తన విజయానికి ప్రేరణ తన తల్లే అంటుంది. మస్తుల విషయానికి వస్తే జీన్స్ అన్నా, టీషర్ట్స్ అన్నా ఆమెకు మక్కువ ఎక్కువ. బ్యాడ్మింటన్ అన్నా, అలాగే సంగీతం అన్నా అమితంగా ఇష్టపడుతుంది. ప్రతిభ చూపించే ఆమెకెక్కువ ఇష్టం. టాప్ మోడల్ కావాలని, టాప్ నటి కావాలని ఆమె కోరుకుంటోంది. నటి రేఖ అంటే డాలీకి ఆరాధన. ఇప్పటికే డాలీ కొన్ని ముస్తులకు మోడల్‌గా పని చేసింది. అందాల అపరంజి డాలీ ఆశలు, ఆశయాలు ఫలించాలని ఆకాంక్షిద్దాం.